RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే QUICK TODAY
శనివారం మే 23, 2026
quicktodaynews.com


# నీచ రాజకీయాలు జగన్‌కు అలవాటే

### తండ్రి శవం ఉండానే సీఎం కోసం పైరవీ
### ఐదేళ్ల పాలనలో ఏపీని భ్రష్టు పట్టించిన ఘనుడు
### విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శలు



**అమరావతి, మే22(క్విక్ టుడే న్యూస్):**

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయ లబ్ది కోసం ఎంతటి నీచానికైనా దిగుతారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సొంత తండ్రి మరణాన్ని సైతం రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం జగన్‌కే చెల్లిందని, ఆయన వైఖరి అత్యంత బాధాకరమని విమర్శించారు. అమరావతిలో విడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. జగన్ గత ఐదేళ్ల పాలనపై, ఆయన రాజకీయ శైలిపై నిప్పులు చెరిగారు.

తండ్రి చావును కూడా రాజకీయ ప్రయోజనాలకు జగన్ వాడుకోవటం బాధాకరం. 5ఏళ్లు సీఎంగా ఉండి తండ్రి, బాబాయ్ హత్యపై అనుమానాలు ఎందుకు నివృత్తి చేయలేదు. అధికాకంలో ఉన్నప్పుడు అహంకారంతో వ్యవహరించి, ఇప్పుడు అధికారం పోయేసరికి ప్రజల్లో సానుభూతి కోసం 'బీద ఏడుపులు' ఏడవడం జగన్‌కే చెల్లిందన్నారు. ప్రజల్లో సానుభూతి పొందే ఆలోచనలు విరమించుకుని, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యమైతే జగన్ కే మంచిది. జగన్ పరిపాలన, అరాచకాలను అసహ్యించుకునే.. 2024 ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పారు. చంద్రబాబు నిర్ణయాలు నేటి తరంతో పాటు భవిష్యత్తు తరాలకూ ఉపయోగపడేలా ఉంటాయి. మడు రాజధానులంటూ ప్రజల్లో తిరస్కరణకు గురయ్యారు.. ఇప్పుడు అమరావతి అభివృద్ధి చూసి ఓర్వలేక మావిగన్ అంటూ వితండవాదం చేస్తున్నారు. రాష్ట్రానికి, రాష్ట్రప్రజలకూ నష్టం చేసే నిలకడలేని జగన్ మాటలను ఎవరూ విశ్వసించరని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అమరావతి నిర్మాణంతో జగన్ తట్టుకోలేక పోతున్నారని మండిపడ్డారు.

# మావిగన్ పేరుతో మభ్యపెట్టే యత్నం

### ఐదేళ్లలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన జగన్
### గొడ్డలి పార్టీ నాయకుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
### గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర





**కర్నూలు, మే22(క్విక్ టుడే న్యూస్):**

మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి గడిచిన ఐదేళ్లలో అమరావతిని నాశనం చేయడమే కాకుండా.. ప్రస్తుతం మావిగన్ పేరుతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. శుక్రవారం తుగ్గలి మండలం జొన్నగిరిలో టీడీపీ కార్యకర్తల సమావేశంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించిన వైకాపా.. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక పోతున్నారన్నారు. గొడ్డలి పార్టీ నాయకుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత తెదేపా శ్రేణులపై ఉందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెదేపా అభ్యర్థులు విజయం సాధించేలా కృషి చేయాలని పార్టీ నేతలకు మంత్రి సూచించారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రానికి పెట్టుబడి పెట్టాలంటే ఎవరు రాలేని పరిస్థితి ఉండేదని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. ఇప్పుడు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు పోటీపడి ముందుకు వస్తున్నారన్నారు. గత ప్రభుత్వంతో పోలిస్తే మైనింగ్ శాఖలో రూ. 4 వేల కోట్లు అధికంగా రాబడి వచ్చిందని తెలిపారు. చంద్రబాబు నాయుడు పరిపాలన విధానాన్ని చూసి భారత దేశంలో వచ్చిన పెట్టుబడులలో 25 శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చాయని అన్నారు. జొన్నగిరిలో జియో మైసూర్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ సంస్థ.. బంగారు శుద్ధి, ఉత్పత్తికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన యంత్ర సామాగ్రిని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఒకటన్ను ముడి సరుకు నుంచి ఒక గ్రాము బంగారం వస్తుందన్నారు. ప్రస్తుతం 300 విటర్ల వరకు తవ్వారని... భవిష్యత్తులో రెండు కిలోవిటర్ల వరకు తవ్వకాలు జరుపనున్నట్లు చెప్పారు. దేశంలోనే మొట్టమొదటి ప్రైవేట్ గోల్డ్ మైన్స్ ప్రాజెక్టు ఇది అని అన్నారు. అనంతపురం జిల్లా రామగిరి ప్రాంతంలో కూడా గోల్డ్ మైన్స్‌ను గుర్తించినట్లు తెలిపారు. బీచ్ శాండ్ ద్వారా ఖనిజ సంపదను గుర్తించడం జరిగిందన్నారు. గ్రానైట్, క్వార్ట్జ్‌కు బాగా డిమాండ్ ఉందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో మైనింగ్ దోపిడీ జరిపి జేబులు నింపుకున్నారని కొల్లు రవీంద్ర ఆరోపించారు. జియో మైసూర్ గోల్డ్ మైనింగ్ పరిశ్రమను వచ్చే నెల 27న సీఎం చంద్రబాబు ప్రారంభోత్సవం చేస్తారని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ వెల్లడించారు. ఈ సమావేశంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, తెదేపా జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ తుగ్గలి నాగేంద్ర, నాయకులు సాంబశివారెడ్డి మనోహర్ చౌదరి, పురుషోత్తం చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ దళిత ఉద్యమ వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా







**జనగామ, మే 22 (క్విక్ టుడే న్యూస్):**

తెలంగాణ దళిత ఉద్యమ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహనీయుడు, ప్రముఖ సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ దళిత ఉద్యమ వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్, జనగామ మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి, డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లు భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు సమర్పిస్తూ, సమాజ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ భాగ్యరెడ్డి వర్మ తన జీవితాన్ని అణగారిన వర్గాల సామాజిక, విద్యా, ఆత్మగౌరవ ఉద్యమాలకు అంకితం చేశారని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత, అస్పృశ్యత నిర్మూలన కోసం ఆయన నిరంతరం కృషి చేశారని తెలిపారు. హైదరాబాద్ సంస్థాన కాలంలోనే దళిత బాలికల విద్యాభివృద్ధికి పాఠశాలలను స్థాపించి, విద్యా చైతన్యానికి పునాదులు వేశారని గుర్తుచేశారు. భాగ్యరెడ్డి వర్మ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని, సమాజంలో సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, మానవ విలువలను బలోపేతం చేయడంలో ఆయన ఆలోచనలు ఇప్పటికీ ప్రాసంగికంగా ఉన్నాయని పేర్కొన్నారు. యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, పలు సంఘాల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొని, ఈ మహనీయుడి సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు.

# ఆస్కార్ స్థాయి నటుడు జగన్

### తల్లిని, చెల్లిని గెంటేసిన మహానుభావుడు
### రాజకీయం కోసం కుట్రలు, నాటకాలు అలవాటు
### మంత్రి లోకేశ్ ఘాటు విమర్శలు





**అమరావతి, మే22(క్విక్ టుడే న్యూస్):**

మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అద్భుత నటుడని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. సినిమాల్లో నటిస్తే జగన్‌కు కచ్చితంగా ఆస్కార్ అవార్డ్ వస్తుందని ఎద్దేవా చేశారు. ఆస్తి కోసం సొంత తల్లి, చెల్లిని బయటకు గెంటేశారని.. ఇంకో చెల్లి తండ్రిని చంపి అన్యాయం చేశారంటూ మంత్రి ఆరోపించారు. సొంత జిల్లా ప్రజలను మోసం చేశారని.. సొంత బాబాయిని లేపేసి నెపం టీడీపీపై నెట్టారని మండిపడ్డారు. వైఎసఆర్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో లోకేశ్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. వైఎస్ వివేకాది గుండెపోటు కాదని.. గొడ్డలి పోటు అంటూ ఆరోపణలు గుప్పించారు. గతంలో జగన్ కోడికత్తి, గులకరాయి డ్రామాలు చూశామని.. మొన్న కడపలోనూ అలాంటి కుట్రే జరిగిందన్నారు. మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూశారని.. తప్పు చేసిన ఎవరినీ వదిలిపెట్టేది లేదని మంత్రి లోకేశ్ హెచ్చరించారు. రప్పా, రప్పా అంటే భయపడేవారు ఎవరూ లేరని.. వి నాయకుడిని, వారి తండ్రినీ చూశామని వైసీపీ కార్యకర్తలకు చురకలు అంటించారు. ప్పా, రప్పాకు ఎండ్ కార్డ్ వేసే బాధ్యత తనదంటూ మంత్రి లోకేశ్ తేల్చి చెప్పారు. రెడ్ బుక్ అంటేనే భయపడుతున్నారని.. చివరకు ఎర్ర కారు చూసినా బెదిరిపోతున్నారని వైసీపీ నేతలపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జగన్ రెడ్డి వారంలో ఒక రోజు మాత్రమే ఏపీలో ఉంటున్నారని.. మడు రోజులు బెంగళూరులో, మరో మడు రోజులు హైదరాబాద్‌లో ఉంటున్నారని లోకేశ్ తెలిపారు. జగన్‌కు సీసీడీ (క్రెడిట్ చోరీ డిజార్డర్) వ్యాధి ఉందని.. వైసీపీ కుట్రలపై అందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సందర్భంగా గండికోట నిర్వాసితులకు న్యాయం చేస్తామని మంత్రి లోకేశ్ హామి ఇచ్చారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో జమ్మలమడుగుకు అనేక పరిశ్రమలు వస్తాయని తెలిపారు. రాయలసీమ స్టీల్ ఎ-లాంట్‌ను 2029 నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కష్టకాలంలో పసుపుజెండాకు అండగా నిలబడిన వ్యక్తి భూపేశ్ రెడ్డి అని మంత్రి ప్రశంసించారు. ఆయనకు మాటలు తక్కువ.. చేతలు ఎక్కువని కొనియాడారు. జమ్మలమడుగు జోష్ అదిరిపోయిందని.. గండికోటను, టీడీపీని ఎవరూ టచ్ చేయలేరని మంత్రి లోకేశ్ తేల్చి చెప్పారు.



# 2.5 కోట్ల విత్తన బంతుల పంపిణీ

### అటవీశాఖకు టార్గెట్ విధించిన డిప్యూటీ సీఎం

**అమరావతి, మే22(క్విక్ టుడే న్యూస్):**

అటవీ శాఖ ఆధ్వర్యంలో 2.5 కోట్ల విత్తన బంతులను పంపిణీ చేయాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. వీటి తయారీ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని అన్నారు. అందుకు అన్ని వర్గాల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖపై పవన్ కళ్యాణ్ సవిక్షా సమావేశం నిర్వహించారు. జూన్ నెలలో నిర్వహించనున్న విత్తన బంతుల (సీడ్ బాల్స్) తయారీ కార్యక్రమంపై అధికారులకు ఆయన దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాకాల సీజన్‌ను పూర్తిగా వినియోగించుకోవాలని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. జులై, ఆగస్టు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా విత్తన బంతులను విస్తారంగా చల్లడానికి అటవీ శాఖ ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ఇందుకోసం మడు రకాల ప్రత్యేక పద్ధతులను ఉపయోగించాలని సూచించారు. నేరుగా చల్లడం, అత్యాధునిక డ్రోన్ సాంకేతికతను వినియోగించడం, చేతులతో నాటడం చేయాలని ఆయన పేర్కొన్నారు. అడవుల్లో జీవ వైవిధ్యాన్ని పెంపొందించడం, స్వచ్ఛమైన, పచ్చని ఆంధప్రదేశ్‌ను నిర్మించడం ఈ హరిత ఉద్యమ ప్రధాన లక్ష్యమని పవన్ చెప్పుకొచ్చారు. విత్తనం చల్లే ప్రతి విత్తన బంతి.. మన భవిష్యత్తుకు ఇచ్చే ఒక నమ్మకమైన హామీగా మారాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. రాబోయే తరాల కోసం ఆంధప్రదేశ్‌ను మరింత పచ్చగా, ఆరోగ్యకరంగా, సుస్థిరంగా మార్చేందుకు మనమంతా చేతులు కలపాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.



RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

శనివారం మే 23, 2026

quicktodaynews.com



## డీసీపీ చిత్రం తో ఆకట్టుకున్న విద్యార్థి సృజన్.





**జనగామ, మే 22 (క్విక్ టుడే న్యూస్):**

జనగామ సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి సృజన్, జనగామ జిల్లా డీసీపీ రాజమహేంద్ర నాయక్ చిత్రాన్ని పెన్సిల్‌తో గీసి అందజేశాడు. చిత్రాన్ని చూసిన డీసీపీ సృజన్ ప్రతిభను అభినందిస్తూ, చదువుతో పాటు ఇలాంటి రంగాల్లో కూడా ముందుకు వెళ్లాలని సూచించారు. భవిష్యత్తులో విద్యా మరియు చిత్రలేఖనం విషయంలో ఎలాంటి సహాయం కావాలన్నా తనను సంప్రదించాలన్నారు.సృజన్‌లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన అతని గురువు కాసాల సంతోష్ కుమార్ ని కూడా డీసీపీ అభినందించారు. సృజన్ తండ్రి నర్సింగరావు , తల్లి స్వప్నప్రియ ప్రోత్సాహం ఎంతగానో ఉంది.

## రైతుకు 24 గంటలు వ్యవసాయ విద్యుత్ సరఫరా చేయాలని సిపిఎం డిమాండ్

**జనగామ, మే 22 (క్విక్ టుడే న్యూస్):**



చిల్పూర్: రోహిణి కార్తె ప్రారంభమైంది. రైతులు నారుమళ్లు దున్నుకుందాం, నీళ్లు పెట్టుకుందాం అంటే సాయంత్రం 5 గంటలకు కరెంట్ తీసేసి, తిరిగి ఉదయం 6:20 నిమిషాలకు ఇస్తున్నారు. ఈ సమయం రైతుకు ఏమాత్రం సరిపోదని, వెంటనే 24 విద్యుత్ సరఫరా 3 ఫేజ్ కరెంట్ ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి కా. సాదం రమేష్ డిమాండ్ చేశారు.రోహిణి కార్తెలో మడి దున్నాలి రోహిణిలో విత్తనం వేస్తే కంకులు రోళ్లంత” అని సామెత. ఈ 15 రోజులు నారుమడికి చాలా కీలకం. ఉదయం చల్లగా ఉన్నప్పుడే దుక్కి దున్నాలి, నీళ్లు పారించాలి. 6:20కి కరెంట్ ఇస్తే ఎండ ముదిరిపోతుంది. ట్రాక్టర్, మోటార్ నడపలేం.24 గంటల ఉచిత కరెంట్ ఏమైంది? ఎన్నికల ముందు ‘రైతుకు 24 గంటలు ఉచిత కరెంట్’ అని చెప్పారు. ఇప్పుడు 10 గంటలు కూడా ఇవ్వట్లేదు. అదీ రైతుకు అవసరం లేని టైంలో ఇచ్చి, అవసరం ఉన్న టైంలో తీసేస్తున్నారు. ఇదేనా రైతు బంధు?” అని సాదం రమేష్ ప్రశ్నించారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాలకుర్తి శేషగిరిరావు



**మేడిపల్లి, మే22 (క్విక్ టుడే న్యూస్):**

జూబ్లీహిల్స్ లోని పెద్దమ్మ దేవాలయంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో బిజెపి సీనియర్ నాయకులు పాలకుర్తి శేషగిరిరావు పాల్గొని పెద్దమ్మ తల్లి ఆశీస్సులు పొంది తీర్థ అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు, బిజెపి నాయకులు కాళోజి రామోజీ, ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బసవరాజు శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపిన శేషగిరిరావు



**మేడిపల్లి, మే22 (క్విక్ టుడే న్యూస్):**

బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ గా బసవరాజు శ్రీనివాస్ నియమితులైన సందర్భంగా బ్రాహ్మణ సంఘాల నాయకులు పాలకుర్తి శేషగిరి రావు వారి కార్యాలయం ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శేషగిరిరావు మాట్లాడుతూ.. బ్రాహ్మణుల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. వైస్ చైర్మన్ గా నియమితులైన పన్నాల సుబ్రమణ్యానికి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఇందులో కాళోజీ రామోజీ, ఉపేందర్ గౌడ్, బ్రహ్మణ సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఖాకీ యూనిఫాం లేకుండానే స్టేషన్లో హవా?

### బొద్దింకలు, రాబందుల రాజ్యంలో రాజ్యమేలుతున్న క్రానిస్ కేటుగాళ్లు!

**విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో. క్విక్ టుడే న్యూస్**

అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రంలోని పరవాడ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సీఐ మల్లికార్జునపై స్థానిక ప్రజలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ప్రజల సమస్యలు విని న్యాయం చేయాల్సిన బాధ్యత కలిగిన పోలీస్ అధికారి, విధులను పక్కన పెట్టి ఫిర్యాదుదారుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికుల కథనం ప్రకారం, గతంలో కూడా పలుమార్లు ఈ అధికారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదని అంటున్నారు. ఇటీవల ఓ మహిళ తన సమస్యను



చెప్పుకునేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా, తనతో అసభ్యంగా ప్రవర్తించారని బాధితురాలు ఆరోపించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, సీఐ కుటుంబ సభ్యులపై కూడా పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సీఐ భార్య అనైతిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, అత్తగారు అక్రమ కల్తీ మద్యం వ్యాపారం నిర్వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అల్లుడు పోలీస్ అధికారి కావడంతో ఎవరూ ప్రశ్నించలేకపోతున్నారని, ఎదిరించిన వారిపై అక్రమ కేసులు పెడతారనే భయంతో ప్రజలు మౌనం పాటిస్తున్నారని చెబుతున్నారు. అంతేకాకుండా, నిరపరాధులపై తప్పుడు కేసులు నమోదు చేసి పలువురి జీవితాలను నాశనం చేశారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. బొగ్గు లారీలు, డాబాలు, రెస్టారెంట్లు, గ్రావెల్ మాఫియా, ఫార్మా కంపెనీలు, అక్రమ బియ్యం రవాణా, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, ఫ్లెక్స్ లారీలు వంటి అనేక రంగాల నుంచి అక్రమ వసూళ్లు జరుగుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాల్లో పండగల సందర్భంగా రికార్డింగ్ డాన్సులు, ఇతర అనుచిత కార్యక్రమాలకు అనుమతులు ఇచ్చి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు, ఉమెన్ రైట్స్ సంఘాలు స్పందించి ఈ వ్యవహారంపై విచారణ జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గతంలో పోక్సో చట్టానికి సంబంధించిన కొన్ని కేసులను కూడా డబ్బులు తీసుకుని



కప్పిపుచ్చారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంస్కృతి నోబుల్ స్కూల్‌తో పాటు ఒక జూనియర్ కాలేజీ వ్యవహారంలో కూడా సెటిల్మెంట్లు జరిగాయనే ప్రచారం సాగుతోంది. అదేవిధంగా ఒక యువతి ఆత్మహత్య ఘటనలో రాజకీయ నాయకుల జోక్యంతో వ్యవహారం సైలెంట్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి.ఇక స్థానికంగా ఒక రాజకీయ నాయకుడు పోలీస్ స్టేషన్‌ను అడ్డాగా మార్చుకుని, పోలీస్ అధికారుల కుర్చీల్లో కూర్చొని సెటిల్మెంట్లు నిర్వహిస్తున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. అతను చెప్పినట్లుగానే పోలీస్ స్టేషన్ నడుస్తోందని, పోలీసులు ప్రజల కోసమా లేక రాజకీయ నాయకుల కోసమా అనే సందేహం ప్రజల్లో వ్యక్తమవుతోంది. రాత్రి వేళల్లో కొండల తవ్వకాలు, పేలుళ్లు జరుగుతున్నప్పటికీ పోలీసులు పట్టించుకోవడం లేదని, నెలవారీ ముడుపులు అందుతున్నందువల్లే ఇలా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రి సమయంలో పోలీస్ వాహనాలు కూడా గస్తీ తిరగడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పరవాడ సీఐపై పూర్తి స్థాయి విచారణ జరిపి నిజానిజాలు బయటపెట్టాలని ప్రజలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# మే 30న ఆల్ హమాలి ఫెడరేషన్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

### రాష్ట్ర అధ్యక్షులు భూక్య శ్రీనివాస్

**జనగామ, మే 22 (క్విక్ టుడే న్యూస్):**

ఈనెల 30న జనగామ జిల్లా కేంద్రంలో ఆల్ హమాలి ఫెడరేషన్ రాష్ట్ర మహాసభ నిర్వహిస్తున్నామని ఈ మహాసభ ను జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు భూక్య శ్రీనివాస్ కార్మికులకు పిలుపునిచ్చారుసిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర మహాసభ సన్నహాక సమావేశానికి రాపర్తి రాజు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ రకాల పనులు చేస్తున్న హమాలి కార్మికులు సుమారు 5 లక్షల మంది ఉన్నారని వీరి సంక్షేమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు హమాలి కార్మికులు లేకుంటే ఈ సమాజమే ముందుకు పోదు అన్నారు సరుకుల ఉత్పత్తిలో పంపిణీలో వీరి శ్రమ కీలకమన్నారుప్రభుత్వాలు మారిన వీరి బ్రతుకులు మారలేదన్నారు సంక్షేమానికి హమాలి ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు పని ప్రదేశాలలో అనేకమంది కార్మికులు ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ప్రమాదంలో మరణించిన హమాలి కార్మిక కుటుంబాలకు10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి 6000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని అన్నారు సామాజిక భద్రత చట్టం చేయాలని వై వృద్ధాప్యంలో పనిచేయాలని స్థితిలో ఉన్నారు వారికి నెలకు 9000 రూపాయలు ఇవ్వాలన్నారు అర్హులైన అమాలి కార్మిక కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలన్నారు ప్రభుత్వం గుర్తింపు కార్డు ఇవ్వాలని ఐకెపి కొనుగోలు కేంద్రాలలో పనిచేస్తున్న హమాలీలకు పని ప్రదేశంలో కనీస సదుపాయాలు కల్పించాలన్నారు హమాలీలకు రేట్లు ప్రభుత్వమే చెల్లించాల న్నారు తాడు మాములు ఇవ్వాలన్నారు రాష్ట్ర వ్యాప్తంగా అమాలి




కార్మికులు ఎదుర్కొంటున్న అనే సమస్యలను ఈ రాష్ట్ర మహాసభలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు ఈ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా పోరాటాలు రూపకల్పన చేస్తామని పేర్కొన్నారు మహాసభ విజయవంతనికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరై సిఐటియూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి హమాలి ఫెడరేషన్ రాష్ట్ర మహాసభ విజయవంతానికి సిఐటియు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారుఇంకా ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సుంచు విజయేందర్ జిల్లా నాయకులు చిట్యాల సోమన్న అన్నెబోయిన రాజు బైరగోని బాలరాజ్ గంగరబోయిన మల్లేష్ రాజు కచ్చగాళ్ళ వెంకటేష్ భాస్కర్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికారమే లక్ష్యం

### జులై మొదటి వారంలో టీఆర్పీ భారీ బహిరంగ సభ

### టీఆర్పీ సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభం

### ప్రతి ఇంటా పార్టీ జెండా ఎగురవేయడమే మా లక్ష్యం: కట్ల సదానందం

**జనగామ, మే 22 (క్విక్ టుడే న్యూస్):**

బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ గ్రామస్థాయి నుండి బలోపేతానికి కృషి చేయనున్నట్లు ఆ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం తెలిపారు. పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు.. జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం మాట్లాడుతూ.గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి గ్రామంలో కమిటీలు వేస్తామని, విద్యార్థి, కార్మిక, మహిళా, యువజన విభాగాలను బలోపేతం చేస్తామని తెలిపారు.రూ.200 రుసుముతో సభ్యత్వ నమోదును ముమ్మరం చేయాలన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల ప్రమాద బీమా, అంగవైకల్యం కలిగితే రూ.2.5 లక్షల ఆర్థిక సహాయం అందించి బహుజన వర్గాలకు భరోసా ఇస్తామన్నారు. జులై మొదటి వారంలో భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే వేదికపై పార్టీలో చేరిన పలువురు నూతన కార్యకర్తలకు ఆహ్వానం పలికారు. జనగామ జిల్లా నూతన ఉపాధ్యక్షులను నియమించారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్, మురళి బైండ్ల, యూత్ జిల్లా అధ్యక్షులు మంద దిలీప్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండి బబ్బులు, పట్టణ అధ్యక్షులు గడ్డం కృష్ణ, యూత్ మండల అధ్యక్షులు ముక్క విష్ణువర్ధన్, లింగాల గణపురం మండల అధ్యక్షులు శాద నరేష్, ప్రధాన కార్యదర్శి ఆకుల నర్సింహులు, రఘునాథపల్లి మండల అధ్యక్షులు అశోక్ శంకరి గౌడ్, నర్మెట మండల అధ్యక్షులు శ్రీకాంత్, జలీల్ పాషా,శివార్ల ఎలేందర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## మృతుడి కుటుంబానికి అండగా

# “ఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థ”

**బియ్యం, నగదు, నిత్యావసర వస్తువుల అందజేత**



**పాలకుర్తి, మే 22( క్విక్ టు డే న్యూస్ ):**

జనగామ జిల్లా పాలకుర్తి మండలం ఇరవెన్ను గ్రామానికి చెందిన శంకర్ ఇటీవల మృతి చెందడంతో, ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న “ఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థ” సభ్యులు బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.సంస్థ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం, రూ.2,000 నగదు సహాయం, నూనె తదితర నిత్యావసర వస్తువులను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు తోడుగా ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు బిర్రు సోమేశ్వర్, ముస్కు కేశవరావు, అనంతుల పురుషోత్తం, అనుముల మహేందర్, తోడుసు మల్లేష్, యార రాజు, ఏదునూరి మదార్, జక్కుల రాజు, బిర్రు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ల సమస్యల పరిష్కారాని

# ఎస్టీయూటీఎస్ పోరాటాలు

**పిఆర్సి ని వెంటనే ప్రకటించాలి**

**ఎస్టీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గన్నోజు ప్రసాద్, కొరవి సుధాకరాచారి**




**తొర్రూరు మే 22(క్విక్ టుడే న్యూస్)**

టీచర్ల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ టీఎస్ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు గన్నోజు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కొరవి సుధాకరాచారిలు తెలిపారు. శుక్రవారం తొర్రూరు హైస్కూల్ లో ఎస్టీయూ టీఎస్ మహబూబాబాద్ జిల్లా రెండవ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం జూన్ రెండు కు పి నివేదిక తెప్పించుకొని మెరుగైన పిఆర్సి అమలు చేయాలని కోరారు. వెంటనే ఉద్యోగులకు మెరుగైన పిఆర్సిని అమలు చేయాలని కోరారు. పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ బకాయిలను చెల్లించాలని, ఉద్యోగులకు లబ్ధి చేకూరేలా ఈహెచ్ఎస్ ను పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు.కేజీబీవీ, ఎస్ఎస్ఏ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఎంటిఎస్ అమలు చేయాలని, మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు.2020 పిఆర్సి లో ఉపాధ్యాయులకు రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను వెంటనే చెల్లించాలన్నారు. సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు ఎస్టియు పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాములు, చంద్రప్రకాష్,గుంటుక శ్రీనివాస్, యాకయ్య, సిహెచ్ రమేష్, బి సంపత్ కుమార్, ఏకాంబరాచారి, సంపత్, హరికృష్ణ చారి,కుమార్, డాక్టర్ ధారావత్ సంతోష్,ఎస్టీయూ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అద్దెంకి సోమయ్య - సావిత్రమ్మ

## జ్ఞాపకార్థంగా కొడుకు అన్నదానం




**నార్కెట్ పల్లి, మే 22(క్విక్ టుడే న్యూస్ ):**

+గాఔజ రిటైర్డ్ రీజియన్ మేనేజర్. ఎంజేఫ్ లయన్-అద్దెంకి కృష్ణమాచారి తన తల్లితండ్రుల జ్ఞాపకార్థంగా ప్రేమతో బిక్షాటన చేసే వారికీ,నిరుపేదలకు, బాటసారులకు, నిస్సహాయులకు 100మందికి మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 558 రోజున అన్నదానం చేయడం జరిగింది.అద్దెంకి కృష్ణమాచారి మాట్లాడుతూ మా అమ్మ నాన్న లు ఎంతో కష్టపడి మమ్మల్ని ని ఇంత పెద్ద ప్రయోజకులని చేసిర్రు,మా అమ్మనాన్నలు మా మధ్య నుండి దూరం అయిన మా మదిలో ఎల్లకాలం ఉంటారు , మా అమ్మ నాన్నలు నేర్పినవి కష్టపడి ఎదగడం, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం, నిరుపేదల ఆకలి తీర్చటం.ఆలా ఉండానికి ప్రతి సంవత్సరం నిరుపేదలకు దానం చేయడం జరుగుతుంది. ఎప్పటికి ఇలాగే జరుపుతాం అని తెలియజేసారు, ఈ రోజు 100మంది ఆకలిలో రూపంలో ఇలా మా అమ్మ నాన్న కనిపించరు,తెలియజేయుటకు సంతోషిస్తున్నాం అని అద్దెంకి కృష్ణమాచారి వారి భార్య సంధ్యారాణి తెలిపారు .నిత్య అన్నదానం నీ పొగుడుతూ,ఈ కార్యక్రమం లో మైత్రి మెడికల్ నాగచారి,జి సత్యనారాయణ చారి, విక్రమాచారి గుంటూరి ఈశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిక ప్యాకెట్లు ఇచ్చి మానవత్వం

## చాటిన మైనార్టీ కాంగ్రెస్ యూత్ నాయకుడు



**జనగామ, మే 22 (క్విక్ టుడే న్యూస్):**

మద్దూరు మండల కేంద్రంలోని మద్దూరు గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తూన్న కులీలకు ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో మజ్జిగ ప్యాకెట్లను అందించి మానవత్వం చాటిన కాంగ్రెస్ మైనార్టీ యూత్ నాయకుడు ఎండి మౌలానా ఈ సందర్భంగా వారు ఉపాధి కూలీలను ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పని సమయంలో తాగునీరు, తల కప్పుకునే వస్త్రాలు వినియోగిస్తూ జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సోసేటి డైరెక్టర్ కాటం బాలయ్య, రాచకొండ సాయన్న,యూత్ నాయకుడు కిషోర్, గ్యాస్ కనకయ్య కరీం సంజు,కిరణ్,హరీష్ చింటు, అరుణ్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం

**గంజాయి విక్రయాలు రవాణా పై నిఘా,**

**నకిలీ విత్తనాలు ఎరువుల విక్రయాలపై ప్రత్యేక దృష్టి,**

**నైట్ పెట్రోలింగ్ తప్పనిసరి,**

**బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక చర్యలు.**

**ట్రాఫిక్ నిబంధన పై చైతన్యం కల్పించాలి.**

**జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.**






మహబూబాబాద్ మే 22 మహబూబాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ డా.శబరీష్, ఐపీఎస్ జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజా భద్రత అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి ఇతర మాదక ద్రవ్యాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.గంజాయి విక్రయాలు, రవాణా, వినియోగంపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. హోటళ్లు, లాడ్జ్‌లు, అనుమానాస్పద ప్రాంతాల్లో తరచూ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.నకిలీ విత్తనాలు నకిలీ ఎరువులువిక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు .రైతులను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.రాత్రి పూట పటిష్ఠమైన నైట్ పట్రోలింగ్ నిర్వహించాలని, ప్రతి పట్రోలింగ్ అధికారి తప్పనిసరిగా పాయింట్ బుక్స్‌ను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పెట్రోలింగ్ విధుల్లో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు.పెండింగ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. కేసుల దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేసి నేరస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొనేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మత సామరస్యాన్ని కాపాడే విధంగా అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు, వదంతులు వ్యాప్తి చెందకుండా కఠిన నిఘా ఉంచాలని ఆదేశించారు. ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి అసత్య సమాచారాన్ని నమ్మవద్దని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై చైతన్యం కల్పించాలని తెలిపారు. ప్రజలను సరైన మార్గంలో నడిపించే బాధ్యత పోలీసులపై ఉందని, ప్రతి పోలీస్ అధికారి ప్రజలకు ఆదర్శంగా ఉండే విధంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు.జిల్లాలో ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచే విధంగా క్రమశిక్షణ, బాధ్యతతో పని చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# తొర్రూర్ పట్టణంలో నార్కోటిక్స్ డాగ్ ‘మ్యాక్స్’తో పోలీసుల విస్తృత తనిఖీలు!

**మత్తు పదార్థాల నిర్మూలనకు కఠిన చర్యలు జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ హెచ్చరిక**


**18 ఏళ్ల లోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తులు అమ్మితే కఠిన చర్యలు తొర్రూర్ ఎస్.ఐ అంజలి**






**తొర్రూర్, రూరల్, మే22,**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు తొర్రూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తొర్రూర్ ఎస్ఐ అంజలి, పోలీస్ సిబ్బంది కలిసి నార్కోటిక్స్ జాగిలం “మ్యాక్స్”, డాగ్ హ్యాండ్లర్ శివరాజ్ సహాయంతో పట్టణంలోని ట్రాన్స్‌పోర్ట్ కేంద్రాలు, పాన్ షాపులు, కిరాణా దుకాణాలు మరియు ఇతర అనుమానాస్పద ప్రాంతాలలో విస్తృత తనిఖీలు చేపట్టారు.?ఈ సందర్భంగా ఎస్ఐ అంజలి మాట్లాడుతూ... మత్తు పదార్థాల అమ్మకం, కొనుగోలు, రవాణా మరియు వినియోగాన్ని అరికట్టేందుకే ఈ ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్య సూచనలు ఙ హెచ్చరికలుపాన్ షాపులు, కిరాణా దుకాణాల యజమానులు 18 సంవత్సరాల లోపు పిల్లలకు గుట్కా, టొబాకో ఉత్పత్తులు, సిగరెట్లు మరియు ఇతర మత్తు పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించరాదు.ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ సందేశంయువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్ సూచించారు. మత్తు పదార్థాల వ్యసనం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా, కుటుంబాలు మరియు సమాజ నాశనానికి కారణమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తోందని స్పష్టం చేశారు. ?ప్రజలకు పిలుపుసమాజంలో మత్తు పదార్థాల రవాణా లేదా విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే ప్రజలు అప్రమత్తంగా ఉండి, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు రహస్యంగా ఉంచబడతాయని తెలిపారు.



# మధ్యవర్తిత్వం ద్వారా కలిసిన దాంపత్య జీవితం

**మహబూబాబాద్ మే 22**

వివాహం జరిగిన కొన్ని రోజులకే భార్య భర్తల మధ్య తలెత్తిన ఘర్షణల కారణంగా దూరంగా ఉంటున్న వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మధ్యవర్తిత్వం ద్వారా కలిశారు.మధ్యవర్తిత్వం న్యాయవాదులు తెలిపిన వివరాలు ప్రకారం. కేసముద్రం మండలానికి చెందిన ఎల్లోరి చరిత - ఫిలిప్ లకు కొన్ని సంవత్సరాల క్రితం వివాహం అయినది.వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు.తధనంతరం భార్యాభర్తల మధ్య చిన్నచిన్న మనస్పర్థలు కారణంగా భార్య భర్త పై వరకట్న వేధింపుల కేసు నమోదు చేసింది. కేసు మహబూబాబాద్ మెజిస్ట్రేట్ కోర్టులో పెండింగ్ లో ఉండగా, ఇరుపక్షాల మధ్య సయోధ్య కుదిరే అవకాశాన్ని గమనించిన మెజిస్ట్రేట్ కృష్ణ తేజ్ ఈ వివాదాన్ని మధ్యవర్తిత్వ కేంద్రానికి పంపడం ద్వారా మధ్యవర్తిత్వ న్యాయవాదు లు ఇరుపక్షాల కుటుంబ సభ్యులకు దంపతులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.మధ్యవర్తిత్వ న్యాయవాదుల కృషి తో మరియు ఇరుపక్షాల న్యాయవాదు ల సమక్షంలో దంపతులు కలిసి ఉండేందుకు అంగీకరించడంతో సమస్య పరిష్కారమైంది.

